ప్రజాశక్తి
ఆదివారం 16 నవంబర్ 2025
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఆర్‌టిసి సిబ్బంది సమస్యలపై ఉద్యమం ఉధృతం

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జిలానీ

ప్రజాశక్తి - విజయవాడ : ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వద్ద శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె.జిలానీ బాష, రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి.పి.ఆర్.దొర మాట్లాడుతూ ఎపిఎస్‌ఆర్‌టిసిలో ఉద్యోగులు, కార్మికుల సమస్యలు సుదీర్ఘకాలంగా పరిష్కారం కావడంలేదని, వాటిని తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పని భారంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల సమస్య లను పట్టించుకోవడం లేదని విమర్శిం చారు. ప్రయాణీ కులకు అనుగుణంగా కొత్తగా ఆర్‌టిసి బస్సులను కొనుగోలు చేయడంలేదని, సిబ్బందిని భర్తీ చేయడంలేదని అన్నారు. దీంతో ప్రస్తుతం ఉన్న డ్రైవర్లు, కండక్టర్లపై విపరీతంగా పని భారం పెరిగిందన్నారు. వారిపై అధికారుల దాడులు పెరిగాయని పేర్కొన్నారు. చిన్నచిన్న ఘటనలకే సస్పెండ్ చేస్తున్నారని, కెఎంపిఎల్ వేధింపులు పెరిగాయని, పని ఒత్తిడి పెరిగి కొందరు అకాల మరణం బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ బస్సులను ఆర్‌టిసియే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సంస్థలో ప్రమోషన్లు పారదర్శకంగా ఇవ్వాలని కోరారు. సంవత్సర కాలం నుంచి చెల్లించని గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ రిటైర్డు ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టినందున ఆర్‌టిసికి ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బును వెంటనే రీయంబర్స్ చేయాలని కోరారు. లేకపోతే ఆర్‌టిసి సంస్థ ఇబ్బందుల్లో పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు మురహరి, బిడిఆర్. రెడ్డి, రాష్ట్ర నాయకులు దశరథ, కష్ణాజిల్లా సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఏడి రావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ బస్టాండ్ వద్ద జరిగిన నిరసనలో మాట్లాడుతున్న జిలానీ

నీరున్నా...దాళ్వా సాగుపై నాన్చుడే !

నాలుగేళ్లుగా ఆదాయం కోల్పోతున్న రైతులు


ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రైతుల ఆదాయాలను పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు ఆచరణకు పొంతన లేకుండా పోతోంది. ప్రభుత్వాలు సాగు నీరు విడుదల చేయకపోవడంతో గత నాలుగేళ్లుగా రైతులు రెండో పంటగా దాళ్వాసాగు చేయలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో భారీ వర్షాలు కురిసి ఎగువ ప్రాజెక్టులు నిండుకుండల్లా ఉన్నా సాకులు చెప్పి నీరు ఇవ్వడానికి ప్రభుత్వాలు నిరాకరిస్తున్నాయి. వేలాది ఎకరాల చౌడు భూముల్లో ఒక్క పంటతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. దాళ్వా సాగుకు ప్రత్యామ్నాయం లేని భూముల రైతుల ఆదాయాలు కుదించుకుపోతున్నాయి. తాజాగా 2025-26 రబీ సీజన్ ప్రారంభమై 45 రోజులు కావస్తున్నా దాళ్వా సాగుకు నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో కృష్ణాజిల్లాలో మూడు లక్షల 87 వేల 702 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తారు. ఈ వరి మాగాణుల్లో రబీలో అత్యధిక విస్తీర్ణంలో రెండో పంటగా మినుము, మొక్కజొన్న పంటలు వేస్తారు. మొంథా తుపాను ప్రభావంతో ఈ సీజన్‌లో సాగయిన వరి పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. ఎకరాలకు 12 నుంచి 15 బస్తాల (75 కిలోలు బస్తా) వరకు సగటున దిగుబడులు తగ్గిపోయాయి. వరి రైతు ఎకరాకు రూ.40వేలు పెట్టుబడి పెడితే రూ.35 వేలు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. వరి మాగాణుల్లో రెండో పంటగా అపరాలు, మొక్కజొన్న సాగు చేసి కొంత మేర నష్టాన్ని పూడ్చుకుని కుటుంబాలను నెట్టుకురావడానికి రైతులు ప్రయత్నిస్తున్నారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం, పెడన, కృత్తివెన్న, బంటుమిల్లి మండలాల్లో 32,123, ఇతర మండలాల్లో 28,300 ఎకరాల చొప్పున మొత్తం 60,423 ఎకరాల చౌడు భూములున్నాయి. ఈ చౌడు భూములు, ఆక్వా చెరువులకు సమీపంలోని భూముల్లో అపరాలు, మొక్కజొన్న సాగుకు అనువుగా లేవు. ఈనేపథ్యంలోనే గతంలో కృష్ణాడెల్టాలో ఈ భూముల్లో రెండో పంటగా దాళ్వాసాగు చేసుకునేందుకు ప్రభుత్వాలు నీరు విడుదల చేశాయి. 2019-20 రబీ సీజన్‌లో 87 వేల ఎకరాల్లో, 2021-22 సీజన్‌లో 99,610 ఎకరాల



విస్తీర్ణంలో దాళ్వాసాగు చేశారు. ఆ తర్వాత కాలంలో ప్రభుత్వాలు రబీలో దాళ్వాసాగుకు నీటి విడుదలను నిలిపివేశాయి. దీంతో రెండో పంటకు అనువుగాలేని భూముల రైతుల ఆదాయాలకు కత్తెరపడింది. ఈ భూముల రైతులు నాలుగేళ్ళుగా ఎకరాకు సగటున రూ.15 వేలు ఆదాయాన్ని కోల్పోయారు. నవంబర్ మొదటి వారం వరకు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజీ దిగువకు లక్షలాది క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. 100 రోజుల కాలంలో 3 వేల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలో కలిసింది. ఎగువనున్న శ్రీశైలం పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.82 టిఎంసిలకు 205 టిఎంసిలు, నాగార్జునసాగర్ 312 టిఎంసిలకు 305.62, పులిచింతలలో 45.77 టిఎంసిలకు 43 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులు నిండుకుండల్లా ఉన్నా దాళ్వాసాగుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ తీరుకు నిరసనగా బంటుమిల్లిలో రైతులు రోడ్డెక్కడమే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రైతుల ఆందోళనను పరిగణలోకి తీసుకుని దాళ్వాసాగుకు నీటివిడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేస్తుందా లేక రైతుల ఆవేదనను పెడ చెవిన పెడుతుందా అనేది వేచి చూడాల్సిందే.



రూ.600 కోట్లతో విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధి

డిసెంబరు 15తో టెండర్లకు గడువు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ రైల్వే స్టేషన్‌ను పిపిపి పద్ధతిలో రూ.600 కోట్లకుపైగా నిధులతో వరల్డ్ క్లాస్ వసతులతో అభివద్ధి చేయనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఇందుకోసం ఇప్పటికే టెండర్లు పిలవగా, డిసెంబర్ 15తో గడువు ముగియనుందని తెలిపారు. 24/7 వైఫై, ఏసీ హాళ్లు, ప్రతి ప్లాట్ ఫామ్‌పై ఎస్కలేటర్లు, కమర్షియల్ కాంప్లెక్సు వంటి అనేక హంగులతో స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ మోడల్ కింద ఎంపికైన ఏకైక స్టేషన్ విజయవాడ అని రైల్వే అధికారులు ప్రకటించారు.



జస్టిస్ గవాయ్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని లోవాటెల్ హోటల్‌కు శనివారం సాయంత్రం వచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బి.ఆర్.గవాయ్‌కు ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఘన స్వాగతం పలికారు. సిజెఐను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జస్టిస్ గవాయ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి పర్యటన ముగించుకొని విజయవాడలోని నోవాటెల్ హోటల్‌కు వచ్చారు. పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి కె.జి.వి.సరిత పాల్గొన్నారు.



విదేశీ పర్యాటకుల భద్రతపై సమీక్ష

పటిష్ట నిఘాకు సిపి రాజశేఖరబాబు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఇమిగ్రేషన్ విసా ఫార్నర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్‌పై ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విదేశీయుల భద్రత దష్ట్యా వారి గొప్యతకు భంగం కలుగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని సిపి ఆదేశించారు. విదేశీ పర్యాటకుల రాకపోకలపై, వారి కదలికలపై నిఘా వ్యవస్థ అయిన ఇమిగ్రేషన్ విసా ఫార్నర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ విభాగం పనితీరుపై పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిపి రాజశేఖరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐవిఎఫ్‌ఆర్‌టి విభాగం, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం దీనిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాకు పర్యటన

(మిగతా 2లో)




సింగపూర్‌కు నేరుగా ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభం

వార్త మెయిన్‌లో

టూరిస్టులకు గుడ్ న్యూస్

మూలపాడు వద్ద జిప్‌బిలైన్ రెడీ..!

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా కొండపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని మూలపాడు వద్ద జిప్ లైన్ అందుబాటులోకి రానుంది. రెండు కొండల మధ్య 360 మీటర్ల పొడవున రెండు జిప్టాన్లు ఏర్పాటు చేశారు. గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ సౌజన్యంతో ఈ ప్రాజెక్టు పూర్తైంది. ప్రస్తుతం సేఫ్టీ ఆడిట్, ట్రయల్ రన్ జరుగుతున్నాయి. డిసెంబర్ 1 నాటికి పర్యాటకులు దీనిని వినియోగించుకోవచ్చని జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సతీష్ తెలిపారు.



అనుమతి లేనిదే భవనం నిర్మించరాదు : విఎంసి

ప్రజాశక్తి - విజయవాడ : అనుమతి లేనిదే భవనం నిర్మించరాదని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం చీఫ్ సిటీ ప్లానర్ గారి ఆదేశాల మేరకు, కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అనధికార నిర్మాణాలపై చర్యలు చేపట్టడం జరుగుతున్నది, ఈ ప్రక్రియలో గవర్నర్‌పేట లో ఉన్న అనధికార కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సందర్భంలో చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య

విస్సన్నపేట : పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో చాట్ల చంటిబాబు అధ్యక్షతన విస్సన్నపేట మండల శాఖ నూతన కౌన్సిల్ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో సుందరయ్య ముఖ్య అతిథిగా మాట్లాడుతూ యుటిఎఫ్ ఉద్యమాల కారణంగా అప్రంటిస్ వంటి అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.సిహెచ్.వి.సూర్యనారాయణ, ఏలూరు జిల్లా కార్యదర్శి పి.వీరకోటి, జిల్లా కార్యదర్శులు కె.గంగరాజు, పి.భవానీ, జిల్లా కౌన్సిలర్ పి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చాట్ల చంటిబాబు, ఆకుల మురళీ,







కార్యక్రమంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య

గౌరవాధ్యక్షులుగా బి.వి.రామరావు, సహాధ్యక్షులుగా ఇ.నాగేశ్వరరావు, ఎన్.అనురాధ, కోశాధికారిగా కె.రాజశేఖర్, జిల్లా కౌన్సిలర్లుగా పి.రామకృష్ణారెడ్డి, కట్టా రవిబాబు, కె.చైతన్యలతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'సూపర్ స్టార్'కు స్వర నివాళి

విజయవాడ : నిన్న.. మొన్నటి సినీ 'సూపర్ స్టార్', 'నటశేఖర', 'పద్మభూషణ్' కృష్ణ తృతీయ వర్ధంతి సందర్భంగా శనివారం రాత్రి నగరంలో పలుచోట్ల సినీ సంగీత కచేరీలు జరిగాయి. కృష్ణ, ప్రియ తనయుడు మహేష్ బాబు సినిమాల్లోని హిట్ సాంగ్స్‌ను పాడి ప్రేక్షకుల్ని గాయనీ గాయకులు అలరించారు. ఆయా పాటలకు ప్రేక్షకులు.. ముఖ్యంగా– "సూపర్ స్టార్స్" ఫ్యాన్స్ పదేపదే హర్షధ్వానాలు చేసి.. జేజేలు పలికారు. కళాక్షేత్రంలో భారీ ఫుల్, లైవ్ ఆర్కెస్ట్రాతో.. (డ్రీమ్ ఆడియోస్) చావా నరసింహారావు పర్యవేక్షణలో డి.సురేష్ బాబు, బోను ప్రసాద్, బోను శ్యాంసుందర్, గార్లపాటి విజయ్ కుమార్ నిర్వహణలో– ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు సత్యవర్ధన్ (టీం లీడర్), రసూల్ బాబు, సుమలత, శిరీష, విష్ణుప్రియ, కేవీబీ ఆనంద్ తదితరులు పాడిన పాటలకు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేశారు. లైవ్ ఆర్కెస్ట్రా: రవి, మీరా (కీబోర్డ్), రమణ (పాడ్స్), సతీష్ కుమార్ (బేస్ గిటార్), బాలు (డ్రమ్స్), ఎ.రామ్మోహన్ రావు (రిథమ్స్), వాసు (పర్కిషన్స్), వెంకట్ (తబలా) అద్భుత సహకారంతో కార్యక్రమం ఆసాంతం విజయవంతమైంది. కార్యక్రమ ఏర్పాట్లలో ఆర్.వి.చలపతిరావు సహకరించారు.

నేనొక ప్రేమ పిపాసిని..

సుశీల్ మీడియా (నరసరావుపేట), ఎన్.టి.ఆర్. ప్రణవి మ్యూజికల్ అకాడమీ (సాంస్కృతిక సామాజిక సేవా సంఘం, విజయవాడ) సంయుక్త నిర్వహణలో– 'సూపర్ స్టార్' కృష్ణ తృతీయ వర్ధంతి సందర్భంగా.. "నేనొక ప్రేమ పిపాసిని" మకుటంతో.. గాంధీనగర్ వీహెచ్ గ్రంథాలయంలో 'గ్రాండ్ మ్యూజికల్ నైట్' హుషారుగా జరిగింది. ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు డా.బి.ఆర్.సుశీల్ కుమార్ ('బహుగళ గాన సార్వభౌముడు', సుశీల్ మీడియా), కారుమంచి రాజు (ఎన్టీఆర్ ప్రణవి మ్యూజికల్ అకాడమీ) ఆధ్వర్యంలో ఎం.జోషి, ఎ.జయప్రభ, బి.భారతి, సుహాసిని, అనిల్ కుమార్, శ్రీనివాసరావు, నెల్సన్, ఎం.శైలజ, కింగ్ (నాగార్జున), లక్ష్మణ నాయక్ తదితరులు శ్రవణానందంగా పాడిన పాటలను ప్రేక్షకులు తన్మయత్వంతో ఆనందించారు. పీటర్, సారథి, డా.పరుచూరు విజయలక్ష్మి, బి.వి వీరభద్రరావు, కె.డేవిడ్ రాజు, సీహెచ్, చిట్టిబాబు తదితరులు గాయకుల్ని, నిర్వాహకుల్ని అభినందించారు. తొలుత కృష్ణ చిత్ర పటానికి సీనియర్ సినీ నటుడు సుమన్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.





హనుమంతరాయ గ్రంథాలయంలో పాటలు పాడుతున్న గాయనీ గాయకులు; కార్యక్రమంలో హీరో సుమన్ (పక్కన)

నవ్వుతూ బతకాలిరా

సాయిబాబా టెలీ ఫిల్మ్స్ (సాంగ్స్), 'కళాసౌధ' సంయుక్త ఆధ్వర్యంలో గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్ లో "నవ్వుతూ బతకాలిరా.." మకుటంతో జరిగిన సంగీత కచేరీ అలరించింది. ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు బిళ్లా అశోక్ (కళాసౌధ అధినేత), డి.టి. సాయిబాబా (సాయిబాబా టెలీ ఫిలిమ్స్), చింతా రజని, బొల్లేపల్లి సుబ్బారావు, ఈమని జనార్ధన్ దేవ్, అంజు స్వామి తదితరులు పాడిన పాటలను ప్రేక్షకులు ఆనందించారు. స్టూడియో అధినేత సూర్య ట్రాక్స్ సమకూర్చారు.



తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సంగీత విభావరిలో గాయనీగాయకులు

పేరుమార్పు సవరణ

నేను కుమార్తె పల్లి అఖిల D/o పల్లి రాజు, నివాసం :డోర్ నెం. 37-179/10, శ్రామికనగర్, కొత్తగేటు,కొండపల్లి మున్సిపాలిటీ, ఎన్‌టిఆర్ జిల్లా.
నా కుమార్తె యొక్క ఆధార్‌లో పేరు వల్లేపు అఖి అని నమోదు కాబడినది. ఇప్పుడు పేరు మార్పు చేసుకొనగా **పల్లి అఖిల D/o పల్లి రాజు (Palli Akhila D/o Palli Raju)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా కుమార్తె పేరు **పల్లి అఖిల** గా పిలవబడును.(ఆధార్‌లో మార్పు కొరకు)

ఒరిజినల్ 10వ తరగతి మార్క్ లిస్ట్ పోయినది

నేను దేరంగుల జ్యోతిష్న తండ్రి డి.నాగరాజు వయస్సు 22 సంవత్సరాలు. సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు నాకు జారీ చేసిన ఒరిజినల్ పదవ తరగతి మార్క్ లిస్ట్ రోల్ నెం. 1919126587, విజయవాడ సెంటిని హాస్పిటల్ సర్వీస్ రోడ్డు ఆరెంజ్ ఫైనాన్స్ కంపెనీ వద్ద జిరాక్స్ నిమిత్తం బ్యాగ్ చూడగా 10వ తరగతి మార్క్‌లిస్ట్ పోయింది. నా శాయ శక్తులా ప్రయత్నించినప్పటికీ, నేను కనుక్కో లేకపోయాను. కావున పై నెంబర్ గల ఒరిజినల్ పదవతరగతి మార్క్ లిస్ట్ దొరికిన వారు ఈ ఫోన్ నెంబరు **9440764629** కు సంప్రదించగలరు.

పేరుమార్పు సవరణ

నేను అలవలపాటి వేణు గోపాల్ S/o అలవలపాటి వెంకటేశ్వరరావు, నివాసం : డోర్ నెం.8-39/ఏ, మెయిన్‌రోడ్డు, గొల్లపూడి, విజయవాడ రూరల్.
ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు అలవలపాటి వేణు గోపాల్ అని నమోదు కాబడినది. ఇప్పుడు 10వతరగతి మార్కుల జాబితా ప్రకారం పేరు మార్పు చేసుకొనగా **అలవలపాటి వి వి వి గోపాల్, S/o అలవలపాటి వెంకటేశ్వరరావు (Alavalapati V V V Gopal,S/o Alavalapati Venkateswara Rao)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **అలవలపాటి వి వి వి గోపాల్**గా పిలవబడును. (ఆధార్ మరియు భవిష్యత్ సవరణల కొరకు)

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్స్ అయిన 1. కొరగంజి పద్మావతి, W/o. వెంకట రమణ, నివాసం: విజయవాడ, 2. పోతిన వసంత, W/o. శ్రీనివాస రావు, నివాసం: విశాఖ పట్నం, 3. కొరగంజి జగదాంబ, W/o. నాగేశ్వరరావు, నివాసం: విజయవాడ అనువారలు బెవర లోహిత లాహిరి, W/o. కొరికాని దుర్గ రాజేష్ అను వారల మీద ఒక పార్టీషన్ నూ in O.S.No. 673/2021 శ్రీ మహారాజశ్రీ 5 వ అదనపు సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ విజయవాడ నందు రిజిస్టర్ అయ్యి పెండింగ్ లో ఉన్నది. ఇట్టి స్థితిలో సదరు పైన తెలిపిన బెవర లోహిత లాహిరి, W/o. కొరికాని దుర్గ రాజేష్ అనువారు అతని భర్త పేరుమీద ఒక డాక్యుమెంట్ రిజిస్టర్ చేసి పైన తెలిపిన నా క్లయింట్లకు నష్టం చేకూర్చే విధంగా రిజిస్టర్ చేయడం అయినది. అంతేకాకుండా సదరు డాక్యుమెంట్ ని ఆధారంగా చేసుకుని బ్యాంక్ లో ఋణము తీసుకొనుటకు ప్రయత్నించుచున్నారని మా క్లయింట్లకు రూఢిగా తెలిసినది. సదరు పైన తెలిపిన బెవర లోహిత లాహిరి మరియు కొరికాని దుర్గ రాజేష్ లు ఏవిధమైన గైరవీలు చేసినచో నా క్లయింట్ల కు ఏవిధముగా బైండు చేయజాలవు. కావున కింద తెలుపబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తి పై ఏవిధమైన లావాదేవీలు జరిపినచో అవి మా క్లయింట్లపై బైన్డ్ చేయజాలవు. అట్లు చేసినచో వారే దానికి మూల్యము చెల్లించవలెను.

షెడ్యూల్

కృష్ణా జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ కొత్తపేట కాటుపల్లి వారి వీధి రెవెన్యూ వార్డ్ నెం. 4, బ్లాక్ నెం.6, యన్ టి యస్ నెం. 466, మున్సిపల్ వార్డ్ నెం.9, ఓల్డ్ అస్సెస్మెంట్ నెం. 6587, కొత్త అస్సెస్మెంట్ నెం. 51724, పాత డోర్ నెం. 8/318, కొత్త డోర్ నెం. 9-73-11రులో గల ఆర్ సి సి బిల్డింగ్ కు సరిహద్దులు:
తూర్పు : దార్ల రమణమ్మ గారి ఆస్తి
దక్షిణం : బాయన వారి వీధి
పడమర: పొట్నూరి పార్వతమ్మ గారి ఆస్తి
ఉత్తరం : కాటుపల్లి వారి వీధి
ఈ హద్దుల మధ్య 61.8 చ.గ. ల నివేశన స్థలము అన్నిరకముల ఈజ్మెంట్ హక్కులతో సహా..

S. TULASI RAM, Advocate,
D. No. 9-62-12, N. H. STREET.
ISLAMPET, VIJAYAWADA-1.
CELL NO. 9392128268

A.G. & S.G.
SIDDHARTHA DEGREE COLLEGE
OF ARTS & SCIENCE, VUYYURU,
Ph.(08676) 233267, 90141 89396; email: agsgsiddhartha@gmail.com
(An Autonomous College in the Jurisdiction of Krishna University, Machilipatnam
(Re-accreditedat level "A" (3rd cycle) by the NAAC)
(Sponsors: SIDDHARTHA ACADEMY OF GENERAL & TECHNICAL EDUCATION)
CATEGORY-"B" ADMISSIONS IN UNDER GRADUATE PROGRAMMES
Applications are invited from eligible candidates for admission in to Various under-graduate programmes will be filled **"Category-B admissions"** from 17th to 20th November, 2025 with the guidelines issued by OAMDC, vide notification for Category "B" admissions dated 14/11/2025. Candidates who did not join anywhere are required to be present with all their original certificates. Tuition Fee and processing fee are to be paid for the selected programme listed in OAMDC. It is informed that there will be no fee reimbursement for admissions made **"Category-B"**. Visit college website www.agsgsc.edu.in for details of vacant seats in courses.
Vuyyuru
Dt.15.11.2025 **(Sd/-) PRINCIPAL**

విదేశీ పర్యాటకుల భద్రతపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

నిమిత్తం వచ్చే విదేశీయులు ఏ హెూటళ్లలో ఉంటున్నారనే విషయాలను ఆయా హోటళ్లవారు, చదువు నిమిత్తం వచ్చే వారి వివరాలను సంబంధిత విద్యాసంస్థల వారు తప్పనిసరిగా సంబంధిత పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే విదేశీయుల గోప్యతకు భంగం కలగకుండా భద్రతను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఎస్‌హెచ్‌ఓలకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. కొత్తగా వచ్చిన ఇమిగ్రేషన్ అండ్ ఫార్నర్స్ యాక్ట్–2025 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి కె.జి.వి.సరిత, రూరల్ డిసిపి బి.లక్ష్మీనారాయణ, ఏసిపిలు దుర్గారావు, స్రవంతి రాయ్, వెంకటేశ్వర రావు, సిఐలు, ఐవిఎఫ్‌ఆర్‌టి సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపి ఎస్.వి.రాజశేఖరబాబు



Dhanekula Institute
OF ENGINEERING AND TECHNOLOGY
(AUTONOMOUS)
(Approved by AICTE, Affiliated to JNTU Kakinada)
NBA (ME, ECE, CSE & EEE) Accredited & An ISO 9001-2015 Certified
Ganguru, Vijayawada – 521 139 Ph.No. 9441675588, Web : www.diet.ac.in, **PGECET Code: DHAN1**
M.Tech 'B' Category & Spot Admission Seats for the year 2025-26
Applications are invited from eligible candidates for admission into M.Tech under Category "B" seats for the academic year 2025-26 and Vacancy arises in counseling for Spot Admissions.
M.Tech in Computer Science and Engineering
M.Tech in Environmental Engineering
Eligible candidates to submit the applications along with proof of qualifications etc on or before 17.11.2025.
Sd/.
Principal
Date : **15-11-2025**

మహాసభ జయప్రదం చేయాలని

సిఐటియు జెండా ఆవిష్కరణ


మచిలీపట్నంలో...

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తారీఖు వరకు విశాఖపట్నంలో జరిగే అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని మచిలీపట్నం రాజుపేట సెంటర్లో బిల్డింగు కార్మికుల ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మచిలీపట్నం మండల కమిటీ కార్యదర్శి మీర్ అక్బర్ ఆలీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె వి గోపాల్‌రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక అడ్డాల వద్ద రోడ్లపక్కన కూర్చుని కాలం వెళ్లబోసే పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో సంక్షేమ బోర్డు నుండి కార్డు కలిగిన వారికి ఆర్థిక సహాయం చేయాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి చంద్రపాల్, సిఐటియు మచిలీపట్నం కన్వీనర్ సిహెచ్ జయ రావు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్,జె పౌలు ,కే వెంకటేశ్వరరావు ,వి వెంకట్రావు ,సిహెచ్ కొండ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఉయ్యూరు పట్టణంలో పెద్ద ముఠా కార్యాలయం వద్ద సిఐటియు జెండా ముఠా వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు జె రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని,44 చట్టాలను పున ప్రారంభం చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ వెంటనే రద్దుచేసి కార్మికుల్ని ఆదుకోవాలని కోరారు. ఉద్యోగ కార్మిక సమస్యలను పరిష్కారం చేయాలని తెలిపారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడలో సిఐటియు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రసాద్ పతాకాన్ని శనివారం ఆవిష్కరించారు. సి. ఐ.టి.యు కష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.సి.పి.రెడ్డి మాట్లాడారు. కష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజని, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షులు రేపాని కొండ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజని, రైతునాయకులు నీలం మురళీకష్ణారెడ్డి, యం.ఝాన్సీ, ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) :** సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం కావాలని కోరుతూ శనివారం సిఐటియు జెండాను మండల కన్వీనర్ నల్లి ఆంజనేయులు ఎగరవేశారు. ఈకార్యక్రమంలో జిల్లా క్లస్టర్ కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజనాల సురేష్, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్నవరంలో సిఐటియు జెండాను గన్నవరం మండల మండల నాయకులు మామిడి గణేష్ ఎగరవేశారు. ఈ పతాకా విష్కరణ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరావు, రాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


గుడివాడలో...


బాపులపాడులో...


ఉయ్యూరులో...


టిప్పర్‌ను కాల్వలో నుంచి బయటకు తీస్తున్న దృశ్యం

కూలిన పాములపాడు వంతెన

- పైనుంచి నీటిలో పడిన లారీ
- తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : అధిక లోడుతో వెళుతూ ఓ టిప్పర్ పాములపాడు వంతెన కూలి కాల్వలో పడిన సంఘ టన శనివారం చోటుచేసుకుంది. వివరా ల్లోకెళితే ... పెదపారు పూడి మండలంలోని పాములపాడు - దోసపాడు గ్రామాల మధ్యలో వెంట్రప్రగడ నుండి జొన్నపాడు వెళ్ళు దోసపాడు ఛానల్‌పై 1935 సంవత్సరంలో బ్రిటిష్ పాలన కాలంలో నిర్మించిన వంతెన కూలిపోయి అధిక లోడుతో వెళు తున్న టిప్పర్ కాల్వలో పడింది. విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్, ఎంపీపీ గోగం సురేష్ వంతెన వద్దకు వెళ్లి పరిశీలించారు. అదేవిధంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, ఆ పార్టీ నాయకులతో వంతెన వద్దకు వెళ్లి పరిశీలిం చారు. ఈ విషయమై ఎంపీడీవో జె. విమాదేవి, తహశీల్దార్ బి శ్రీను నాయక్, అధికారులు వంతెన వద్దకు వెళ్లి పరిశీలించారు.

దావులూరు సర్పంచ్ లక్ష్మీ మృతి



ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలంలోని దావులూరు గ్రామ సర్పంచ్ కొప్పుల లక్ష్మీ (57) మృతిచెందారు. అనారోగ్యంతో కొద్దిరోజులుగా బాధ పడుతున్న లక్ష్మీ శుక్రవారం మృతిచెందింది. మృతురాలు టీడీపీ సీనియర్ నేత సీతారామయ్య భార్య. లక్ష్మీ మృతికి మండలం టీడీపీ అధ్యక్షుడు జంపాని వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జల్లి కోటేశ్వరరావు లు సంతాపం వ్యక్తం చేశారు.


చినఓగిరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పరిశుభ్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులకు దూరంగా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. చినఓగిరాల పీహెచ్సీ ఆధ్వర్యంలో శనివారం పరిశుభ్రతపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. బాలికలు ఆరోగ్యం, పాటించవలసిన పారిశుధ్య పద్ధతులపై అవగాహన కల్పించి చేతులు శుభ్ర పరుచుకోవడం తదితరు అంశాలను వైద్య సిబ్బంది తెలిపారు.

బిర్సా ముండాకు ఘన నివాళి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గిరిజన హక్కుల కోసం పోరాడిన ఆదివాసీ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిర్సా ముండా బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటు నడిపాడని, జల్, జంగిల్, జమీన్' (నీరు, అడవి, భూమి) నినాదంతో ఆదివాసీలను ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాడాడని, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు ఫణి ధూర్జటి పాల్గొన్నారు. **.ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** బిర్సాముండా జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి ఏజెయల్ నరసిం హారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మొవ్వ:** కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిర్సా ముండా జయంతిని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.అనుపల్లవి భువనేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


బందరులో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ


గుడ్లవల్లేరులో...



గంగూరులో రేషన్‌బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం, గంగూరు గ్రామంలో దనేకుల ఇంజనీరింగ్ కళాశాల దగ్గరలో గల గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్‌బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్.ఆర్.గోవింద రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కష్ణా జిల్లా జి.మోహన్ బాబు, పెనమలూరు తహసిల్దార్ కె.గోపాలకష్ణ, డిప్యూటీ తహసిల్దార్ ప్రధాన్, రెవిన్యూ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు గోడౌన్‌కెళ్లి పరిశీలించగా 42 క్వింటాళ్లరంగు మారిన బియ్యం స్వాధీనం చేసుకున్నారు. గోడౌన్ లో ఉన్న పోరంకి గ్రామ నివాసి దేసు సాంబశివరావును విచారించగా, తాను రేషన్‌బియ్యాన్ని పబ్లిక్ ఆక్షన్‌లో 2024 సంవత్సరంలో కొనుగోలు చేసినట్లు, అవి పాడైయ్యాయని తెలిపారు. అయితే పబ్లిక్ ఆక్షన్ నుంచి పొందినట్లుగా ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో గోడౌన్‌ఉన్న స్టాకును సీజ్ చేశారు.

దేవాలయ సలహా మండలి చైర్మన్ హనుమంతరావు మృతి



ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడి అగ్రహారం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామ లింగేశ్వర స్వామి దేవ స్థానం సలహా మండల కమిటీ చైర్మన్, క్రమ శిక్షణా మండలి సభ్యులు, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు హనుమంతరావు(64) శనివారం వేకువఝామున హైదరా బాదులోని ఆసుపత్రిలో మృతి చెందారు. కూచిపూడి అగ్రహారానికి చెందిన ఆయన ఉద్యోగరీత్యా విజయవాడలో స్థిరపడ్డారు. 2022వ సంవత్సరం జూన్ 27వతారీఖున దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన కమిటీ ద్వారా ఆయన రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివద్ధికి తన వంతు సహకారాన్ని అందించారు. ఆయన మృతికి రామలింగేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి కమిటీ నివాళులర్పించి సంతాపం ప్రకటించింది. కాగా ఆదివారం విజయవాడలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

టిడిపి కొత్తపాలెం గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కొత్తపాలెం, గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని కళ్యాణ మండపంలో శనివారం ఎన్నుకున్నారు. నూతన గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, చందన రంగారావు, ఉపాధ్యక్షులుగా, కొక్కిలిగడ్డ నాగమల్లేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా పడమటి వెంకటేశ్వరావుని, ఎన్నుకున్నారు. మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు, నడకుదుటి జనార్ధన్ రావు, మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రావి రత్నగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనసమారాధన



ప్రజాశక్తి-అవనిగడ్డ : కార్తీకవన సమారాధన అంటే ప్రకతి ఆరాధన ప్రాముఖ్యత గుర్తు చేస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధి లోని పులిగడ్డ జలవనుల శాఖ అతిథి గహంలో కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయి బాబు, పీసీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి. వెంకటేశ్వరరావు, ఈ ఈ రావెళ్ల .రవి కిరణ్, డీసీ చైర్మన్లు బండ్రెడ్డి. నాగ మల్లికార్జునరావు, నిడమనూరు. దిలీప్ కుమార్, ఇరిగేషన్ శాఖ డి ఈ ఈ. బిబిఎస్. గణపతి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

సెలూన్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ షాపును గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు వైద్యులు మాగంటి శ్రీనివాస్, ఆయన సతీమణి మాగంటి కృష్ణశ్రీలు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

విజయవంతంగా సిఎంఎ ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో సిఎంఎ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం సాయంత్రం నగరంలోని ఎంబి భవన్‌లో ఘనంగా జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పి.వినయ రంజన్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా మాజీ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు, మోడ్రన్ అకాడమీ చైర్మన్ సుంకర పాపారావు, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ సభ్యులు కె.వంచు రంగారావు, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ చైర్మన్ పి.సీతారామస్వామి పాల్గొని విద్యార్థులకు కాస్ట్ అకౌంట్స్‌పై అవగాహన కల్పించారు. అలాగే కాస్ట్ అకౌంట్స్ కోర్సు చేయడం వలన భవిష్యత్తులో ఉపాధి ఎలా ఉంటాయో వివిధ పాఠశాలల విద్యార్థులకు తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పరీక్షను నిర్వహించారు. 143 పాఠశాలల నుండి 843 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ చాప్టర్ సెక్రటరీ సుంకర నాగ పూర్ణిమ పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే గద్దె

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలోని సర్కిల్-3 పటమట హైస్కూల్ రోడ్ వద్ద ఉన్న కనకమేడల రవీంద్ర కుమార్ కళ్యాణ మండపంలో "సఖి సురక్ష" కార్యక్రమం



నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం జరిగింది. సర్కిల్-2 పరిధిలోని ఐవి ప్యాలెస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి హాజరయ్యారు. "సఖి సురక్ష" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో ప్రభుత్వం స్వయం సహాయక బృందాలలోని 35 సంవత్సరాలు దాటిన మహిళల కోసం సమగ్ర హెల్త్ క్యాంపులను నిర్వహిస్తున్నదన్నారు. ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 15 తేదీ నుంచి 20 తేదీ వరకు ఈ హెల్త్ క్యాంపులు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా థైరాయిడ్, హిమోగ్లోబిన్, మూడు రకాల క్యాన్సర్ పరీక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్ర, సిడిఒలు ఉమామహేశ్వరి, జగదీశ్వరి, టిఐ సుజాత, పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ఎల్‌ఒసి అందజేత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమంలోని 40వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య కలిసి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో స్థానిక



కష్టా కరకట్ట ప్రాంతానికి చెందిన పీ జంషిత్ ఖాన్ హృద్రోగంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో బాధితుని తరుపున పివి చిన్న సుబ్బయ్య.. ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేసిన దరఖాస్తు మేరకు వైద్య చికిత్సల నిమిత్తం ఎల్‌ఓసి అందజేశారు. శనివారం రూ.6 లక్షల ఎల్‌ఓసీని బాధితుడి కుమారుడు ఇమ్రాన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలు మంగళపురి మహేష్, గడ్డిపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

పరిసరాల పరిశుభ్రతను పాటిద్దాం

● కార్పొరేటర్ బి.సత్యబాబు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ విజయవాడ కార్యక్రమంలో భాగంగా శనివారం 50వ డివిజన్ గొల్లపాలెం టు ఆర్.సి.యం స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ బి సత్యబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి వ్యక్తిగత పరిశుభ్రత తోపాటుగా సామాజిక పరిశుభ్రత పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఆహారం తీసుకునే ముందు రెండు చేతులు శుభ్రం చేసుకోవాలని కోరారు. స్వచ్ఛమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను భుజించడం తోపాటు ప్రకృతిలో లభించే పండ్లను తీసుకోవడం ఆహారపు అలవాట్లుగా అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. రహదారులు, మురుగు



కాలువల్లో చెత్త పడవేయకుండా శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. చదువుతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఒత్తిడి లేనటువంటి జీవన విధానానికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విజయవాడ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ యం రవిశంకర్, స్కూల్ హెచ్ఎం. రూతు, శానిటరీ సెక్రెటరీ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి శనివారం యాత్రికులు విరాళాలు అందచేశారు. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన వై. అశోక్ కుమార్ రెడ్డి దంపతులు ఆలయ అధికారులను కలిసి రూ.1,00,116, సికింద్రాబాద్ తార్నాక్‌కు చెందిన డి.ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు సుమతి.. ప్రభాకర్ రెడ్డి పేరిట రూ. లక్ష నగదు అందచేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి ఈవో సీనా నాయక్ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ బోర్డు సభ్యులు, ఆలయ ఉద్యోగులు ఇంద్రకీలాద్రిపై పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్కిల్ ఓరియంటేషన్ కోర్సుల్లో శిక్షణ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమిత సాయి కళాశాలలో అకడమిక్ ప్రోగ్రాంతో పాటు స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులో



భాగంగా విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామ మోహన్ రావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంబ్రిడ్జి యూనివర్సిటీ అసెస్మెంట్ అండ్ ప్రెస్ సభ్యులు పి.మల్లిఖార్జున నాయుడు పాల్గొన్నారు. విద్యార్థులకు ఈ ప్రోగ్రాం ప్రాముఖ్యతను, దీనిని అవలంబించే పద్ధతిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, బాషా నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌డీలు డాక్టర్ పి.చిరంజీవి, డి పవన్ కుమార్, కళాశాల కేంబ్రిడ్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హేమ కృష్ణ శాస్త్రి, పాల్గొన్నారు.

పరిశుభ్రతలో పేటను ఆదర్శంగా నిలపాలి

● కొమ్మారెడ్డి పట్టాభిరామ్


ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణం పరిశుభ్రతలో ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలంటే మున్సిపల్ యంత్రాంగం మరింత చురుకుదనంతో పని చేయాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మరెడ్డి పట్టాభిరాం తెలిపారు. శనివారం జగ్గయ్యపేటలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కొమ్మ రెడ్డి పట్టాభిరాం పాల్గొన్నారు. పరిశుభ్రతలో నవీన మార్పులు, ఆధునిక వేస్ట్ మేనేజ్మెంట్ పద్ధతుల అమలు, సామాజిక భాగస్వామ్యం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాంతో



కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టాభిరాం మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై శాశ్వత అవగాహన పెంపు కోసం పాఠశాలలు, సంఘాలు, సాయుధ దళాలు, డ్వాక్రా సమూహాలతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే పట్టణాన్ని మోడల్ టౌన్‌గా మార్చగలమని తెలిపారు.

నేడు ఆకాశవాణి సంగీత సమ్మేళనం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 67వ ఆకాశవాణి సంగీత సమ్మేళనంలో భాగంగా ఆదివారం సాయంత్రం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సంగీత కచేరి నిర్వహిస్తున్నట్లు విజయవాడ ఆకాశవాణి డిడిజి, కార్యాలయ అధిపతి ఎం సోమేశ్వరరావు, కార్యక్రమ విభాగ అధిపతి ఎం.సుధాకర్ మోహన్ తెలిపారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్ లోని ఆకాశవాణి కేంద్రంలో డిడిజి, కార్యాలయ అధిపతి ఎం సోమేశ్వరరావు, సంగీత సమ్మేళనం కార్యక్రమ విభాగ అధిపతి ఎం.సుధాకర్ మోహన్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఆదివారం జరిగే ఆకాశవాణి సంగీత సమ్మేళనంలో మొదటిగా సంగీత సుధానిధి విదుషీ కొల్లూరు వందన చే శాస్త్రీయ గాత్ర కచేరి ఉంటుందని తెలిపారు. విద్వాన్ మోదుమూడి సుధాకర్ సంగీత సారథ్యంలో దర్భా మధురవళి, బీవీ విద్యాసాగర్, శ్రీమహతిలచే లలిత గీతాల సంగీత కచేరి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఆకాశవాణి విజయవాడ కేంద్రం, దూరదర్శన్ సప్తగిరిలలో మరోసారి ప్రసారం కానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న జగ్గయ్యపేట పట్టణానికి చెందిన గుండా వెంకయమ్మ, బరిగెల భాగ్య త్రివేణిలకు జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను శనివారం అందజేశారు. ఉదయభాను సిఫారసు మేరకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సహకారంతో మంజూరైన రూ.1,28,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలోని డీఏవి పాఠశాల, బాలికోన్నత పాఠశాల, డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని చీఫ్ ఇంజినీర్ పి.శివ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనికిరాని వ్యర్థాలను సరైన రీతిలో తొలగించకపోతే పర్యావరణానికి హాని తలపెట్టిన వారవుతామని తెలిపారు. చాక్లెట్, బిస్కెట్, తదితర తినుబండరాల ప్యాకింగ్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డస్ట్ బిన్‌లను ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్స్ కె.వి. నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, డిప్యూటీ సెక్రటరీ పి.శ్రీదేవి, డి.ఎ.వి పాఠశాల ప్రిన్సిపాల్ డి.మన్ మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తి గీతాలపై పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం విద్యార్థులకు సబ్ జూనియర్స్ స్థాయిలో దేశభక్తి గీతాలపై పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ఎం.శోభారాణి పుస్తక ప్రదర్శనకు రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని చాలా మంది విజ్ఞానవంతులయ్యారని, పెద్ద పెద్ద ఉన్నతస్థానాలలో ఉన్నారన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ ఉపయోగించడం తగ్గించి పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం బాలల దినోత్సవంపై క్విజ్ పోటీ నిర్వహించారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

ప్రజాశక్తి-గంపలగూడెం: రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు గంపలగూడెం ట్రైనీ ఎస్సై శశిధర్ రెడ్డి అవగాహన కల్పించారు. శనివారం రాత్రి తోటమూల విగ్రహాల సెంటర్‌లో వాహన తనిఖీలు చేపట్టారు. లైసెన్స్, హెల్మెట్ లేని వాహనదారులను నిలుపుదల చేసి జరిగే నష్టాలను వివరించారు. ప్రత్యేకంగా యువత ద్విచక్ర వాహనం నడిపే నేపథ్యంలో హెల్మెట్, లైసెన్స్, నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ముందుగా యువత హెల్మెట్ ధరించాలని, మాదకద్రవ్యాల బారిన పడరాదని, అలవాట్లకు గురైన కుటుంబాలు ఏ విధంగా దెబ్బతిన్నాయో ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కొండపల్లిలో బాలికల హైస్కూల్‌ను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం హైస్కూల్‌లో క్రీడా మైదానాన్ని పరిశీలించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఖమ్మం జిల్లా జడ్జి జి .రాజగోపాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన రాజగోపాల్‌కు ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూ దన్‌రావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు.



కొండలమ్మకు నాగహారతి బహూకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శనివారం గూడూరు గ్రామానికి చెందిన పోతన. వెంకట సునీల శ్రీ కొండలమ్మ అమ్మవారికి వెండి నాగహారతి ని బహుకరించారు. సుమారు 200 గ్రాములు కలిగి రూ. 33,200లు విలువగల ఈ వెండి నాగ హారాన్ని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌కు అందజేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణా ధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

వ్యర్థాల నిర్వహణలో మెరుగైన విధానాలు అమలు చేయాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : వ్యర్థాల నిర్వహణలో మెరుగైన విధానాలు అమలు చేయాలనే దిశగా అన్ని విభాగాలు కట్టుబడి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ సూచించారు. సేఫ్ అండ్ సస్టైనబుల్ హైజీన్ ఫర్ ఆల్ (సాషా) కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో విస్తృత స్థాయి శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాలు, ఆసుపత్రులు, హెల్త్ సెంటర్లలో వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రత ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. సిబ్బందిలో శుభ్రత పట్ల బాధ్యతను పెంపొందించడం ముఖ్యమని చెప్పారు. తొలుత కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో శుభ్రత ప్రమాణం చేయించారు. అనంతరం కార్యాలయంలోని అన్ని మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించి, వాటి పనితీరు, శుభ్రత స్థితిని సమగ్రంగా తనిఖీ చేశారు. మరమ్మతులు, నిర్వహణకు సంబంధించిన అవసరాలను నమోదు చేసి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారుల దత్తతపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మాతత్వం ఒక వరమని, అందుకు దత్తత మరో మార్గమని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎడి నసీరునిసా అన్నారు. గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గుడ్లవల్లేరు సెక్టార్ అంగలూరు అంగన్వాడి కేంద్రం వద్ద తల్లులకు దత్తత కార్యక్రమం పై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. పిల్లలను దత్తత తీసుకోవాలంటే తీసుకోవాల్సిన నియమ నిబంధనలను వివరించారు. జేజే యాక్ట్ 2015 సెక్షన్ 80881 ప్రకారంగా చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని అన్నారు. కావున చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు ఎం లక్ష్మీశ్వరి, హెల్పర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** మాతత్వం ఒక వరం కాగా, సంతానం లేక బాధపడే వారికి దత్తత మరో మార్గమని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రొటెషన్ అధికారిణ ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్లకు చిన్నారుల దత్తతపై అవగాహన కల్పించారు. పిల్లలు లేని తల్లిదండ్రులు దత్తత తీసుకోవాలంటే దంపతుల ఫోటో, పాన్ కార్డులు, ఆదాయ ధ్రువపత్రం, వయస్సు ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువపత్రం, వివాహ రిజిస్టర్ పత్రం, ఆరోగ్య ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. దత్తతకు సంబంధించిన మరింత సమాచారం కొరకు దగ్గర్లోని అంగన్వాడి కేంద్రం గానీ, ఐసీడీఎస్ అధికారులను కానీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కార్యాలయంలో గాని సంప్రదించాలన్నారు. సిడిపిఒ గ్లోరీ పర్యవేక్షణ వహించగా అంగన్వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బందరులో మాట్లాడుతున్న ఐసిడిఎస్ అధికారులు

తాగునీటి పైపులైను పనులు పరిశీలన

ప్రజాశక్తి-పామర్రు : స్థానిక చల్లపల్లి రోడ్డు లోని అంజినాపురి కాలనీకి తాగునీరు అందించేందుకు పైపులైను పనులు జరుగుతున్నాయి. కాగా శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా జరుగుతున్న పనులను శనివారం పరిశీలించారు.పామర్రు మండల పరిషత్ 15 ఫైనాన్స్ నిధులు 6.50 లక్షల రూపాయలతో ఈ పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చాట్ల పెద రమేష్, పి. సందీప్, మంతెన రామాంజనేయులు, దాలిపర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సేఫ్ విధానంలో భాగంగా గర్భిణీలకు శస్త్ర చికిత్సలను తగ్గించి సాధారణ ప్రసవాల ప్రోత్సాహం కోసం శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మచిలీపట్నం జిల్లా సర్వజన ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ విభాగంలో సిజేరియన్ సేఫ్ కార్యక్రమంను సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ ఆశాలత ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్ హమ్ కు చెందిన వైద్యులు, ఆంధ్రప్రదేశ్ కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సిబ్బంది, మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి గైనకాలజిస్ట్ వైద్యులక ,సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహిం చారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ విభాగం వైద్యులకు సి సేఫ్ కింద నాలుగు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణుల ప్రస వానికి సంబంధించిన నూతన పరికరాల ఉపయోగించే విధానంను యూనిసెఫ్, బర్నింగ్ హామ్ యూనివర్సిటీ వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ యుగంధర్, యూనివర్సిటీ ఆఫ్ బర్నింగ్ హామ్ వైద్యులు సోహ, ఇంద్రజిత్ , కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సీ సెట్ టీం లీడ్ సభ్యులు నాగేంద్ర, రీసెర్చ్ అసిస్టెంట్స్ కావ్య పాల్గొన్నారు.

'మట్టి మనిషి' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - నాగాయలంక : సమాజహితం కోరే సాహిత్యమే ప్రజల గుండెల్లోన చిరస్థాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే మండలిబుద్ధ ప్రసాద్ అన్నారు. నాగాయ లంకలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం కవి,జర్నలిస్టు జి.సూర్యనారాయణ రచించిన 'మట్టి మనిషి' కవితా సంపుటిని బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు సింహాద్రి కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకలి, ఆవేదన నుంచి పుట్టిన కవిత్వం అందరి హృదయాలను తాకుతుందన్నారు. సామాజికాంశాలతో కవితలు రాస్తున్న సూర్యనారాయణ కలం నుంచి మరెన్నో సంపుటులు రావాలని ఆయన ఆకాంక్షించారు. దీవిసీమ కవులు డా. గుడిసేవ విష్ణుప్రసాద్, నడకుదిటి రాధాకృష్ణ మూర్తి, పుస్తకదాత ఎఎంసీ మాజీ ఛైర్మన్ మండవ బలవర్థిరావు, సంస్థ జిల్లా కార్యదర్శి వి.రవికుమార్, పి.సాయిబాబు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్, తదితరులు

జోడు గుడుల దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం శ్రీ విశ్వేశ్వర, వెంకటాచల స్వామి వార్ల జోడు గుడుల దేవస్థాన నూతన ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కార్య నిర్వహణ కార్యదర్శి తిక్కిశెట్టి వీర వెంకట మోహనరావు సభ్యులచే ప్రమాణం చేయించారు. సభ్యుల ప్రతిపాదన మేరకు దేవస్థానం చైర్మన్‌గా దేవనూరి వీరబాబు ను, సభ్యులుగా తోట పవన్, నాగవెంకట దుర్గాప్రసాద్, అద్దేపల్లి విశ్వేశ్వర శాస్త్రి, చింత శ్రీనివాస్, సురగాని నాగమణి, జన్ను వెంకటేశ్వరరావు, దింటకుర్తి వరప్రసాద్, కొండపర్తి రామాచార్యులును ప్రకటించారు. సభాధ్యక్షులుగా ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ వ్యవహ రించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ నాయకులు కొన్నకళ్ల జగన్నాథరావు బుల్లయ్య, విశిష్ట అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, లంకిశెట్టి బాలాజీ,గొర్రెపాటి గోపీచంద్ హాజరయ్యారు. కూటమి నాయకులు షాహిన, ఆళ్ళ మాధవ, పల్లపాటిసుబ్రహ్మణ్యం వడ్డీ చిరంజీవి, మహమ్మద్ సమీర్, గళ్ళాతిమోతి, పినిశెట్టి వేణు, పిచ్చేశ్వరరావు, కొక్కు లక్ష్మణ, దింటకుర్తి సుధాకర్





ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

ఉద్యోగాలకు 'ధనేకుల ఇంజినీరింగ్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం గంగూరులో ఉన్న ధనేకులు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీకి చెందిన 19 మంది విద్యార్థినులు ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కడియాల తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికను ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ వారు సంయుక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎంపిక అయినా విద్యార్థినుల కు రూ.3.60 లక్షల వార్షిక వేతనం లభించిందని కళాశాల డైరెక్టర్ డి s ఆర్ కె రవి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, సెక్రటరీ ధనేకుల భవాని ప్రసాద్, డీన్స్, వివిధ విభాగాధి పతులు, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ టీం అభినందించారు. నిరంతర శిక్షణ, మాక్ ఇంటర్వ్యూస్, బాషా ప్రావీణ్యం, నైపుణ్యాభివద్ధి వంటి కార్యక్రమాల వల్ల ధనేకుల విద్యార్థులు విజయం సాధించారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఉత్సాహంగా వెల్‌బేబీ షో

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వ ర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో వెల్‌బేబీ షో కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విజేతలకు యల మంచిలి సుష్మ (ఆస్ట్రే లియా), యలమంచిలి రాహుల్‌కుమార్(యూఎస్ఏ) వారు బహుమతులను అందించారు. కార్యక్రమంలో లయన్స్ చైర్మన్ పెరుమాళ్లు, లయన్స్ మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్ పాల్గొన్నారు.



కెయులో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయంలో ప్లేస్మెంట్ డ్రైవ్ శనివారం నిర్వహించారు. క్యాంపస్ టూ కెరీర్ పేరుతో గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ బెంగళూరు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ ఎంపిక, శిక్షణ, ఉపాధి లక్ష్యంతో గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీ యమన్నారు. దీనిని విద్యార్థుల సద్వి నియోగం చేసుకోవాలన్నారు. సుమారు 15 మంది ఇంజనీరింగ్, బి ఫార్మసీ కళాశాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ, గ్లోబల్ క్వెస్ట్ టెక్నాలజీస్ ఎండి నరేంద్ర రెడ్డి, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ లు త్రివేణి, సంజీవ్, ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కంకటావ గ్రామంలో శ్రీ ఉమా మహేశ్వర వేణు గోపాల వెంకటాచల స్వామి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కొత్తగా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తోటా విష్ణుమూర్తి, ఇతర సభ్యులకు అభినందనలు తెలియజేసారు. అనంతరం మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో దేవాలయాల అభివద్ధికి ప్రాధన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజాశక్తి - రెడ్డిగూడెం :రెడ్డిగూడెం మండలంలోని నరుకుళ్లపాడు, మరియు అన్నరావుపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దారు జె.సుశీలా దేవి శనివారం ప్రారంభించారు. 24 గంటలలో ప్రభుత్వం నుండి రైతుల ఖాతాల్లో డబ్బు జమవుతుందని తెలిపి రైతులందరూ రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించ వలసినదిగా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ ట్రాక్టర్లుకు జి.పి.ఎస్ అమర్చుకొని వడ్లు సకాలంలో మిల్లులకు తరలించుటకు సిద్ధంగా ఉంచుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జె వేణుగోపాల రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి, రామిరెడ్డి, అప్పిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ర్యాలీ

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం పరిటాలలో శనివారం స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై దృష్టి పట్టి శుభ్రత పాటించాలని ఎంపిడీఓ డి వెంకటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, ఉప సర్పంచ్ తారాబి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



ప్రజాశక్తి -కంచికచర్ల : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో శని వారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యం.డి ఆలీమ్ ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు "ఆధునిక సమాజంలో గ్రంథాలయాల ఆవశ్యకత" అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి వి.అమరేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ నీలం సర్వేశ్వరరావు, క్రాఫ్ట్ మాస్టర్ మొండ్రు కనకారావు, తెలుగు ఉపాధ్యాయులు యస్‌కె..ఇస్మాయేల్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ స్వామి దేవాలయం చైర్మన్‌గా వెంకన్న



ప్రజాశక్తి- నందిగామ : నందిగామ సీతారామ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా మహాంకాళి వెంకటేశ్వర రావు (వెంకన్న) శనివారం నందిగామ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా దీవి సీతారామా చార్యులు, ఎ.నాగజ్యోతి, కె.వెంకటరావమ్మ, కె.ప్రతిమ, జడ్డు నాగ దుర్గ భవాని, ఎం. శ్రీలక్ష్మి, ఎం. శైలజ, కె.ఏడుకొండలు, దివి వెంకట రత్నమా చార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎండోమెంట్ ఇన్ స్పెక్టర్ పవన్ కళ్యాణ్, ఆలయ ఇఒ నరసింహ మూర్తి, నాయకులు ఏమారి రాము, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందిగామ మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, ప్రధానోపాధ్యాయుడు కే రాజగోపాల్, ఉపాధ్యాయుల ఐ.చిన్న జోషి, కే.రాజీవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి కల్పనపై దృష్టి : ఎమ్మెల్యే వసంత



ప్రజాశక్తి-మైలవరం : రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే వసంత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులను పెట్టి పరిశ్రమలను నెలకొల్పడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఇప్పటివరకు 18 నెలల్లో రూ 20 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆయా సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లకిరెడ్డి హనిమిరెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



ప్రజాశక్తి - తిరువూరు : సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ భద్రత, తెలియని ఫోన్ కాల్స్, డిజిటల్ మోసాలు, తప్పుడు ఓటీపీల గురించి వివరించారు. హెల్ప్ లైన్ 1930, పోక్సో చట్టంపై, ట్రాఫిక్ భద్రత, గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, ప్రాథమిక స్వీయ రక్షణ పాఠాలపై విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తిరువూరులో ముండాకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



గంపలగూడెంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గిరిజన ఉద్యమ యోధుడు ముండాకు నివాళి

తిరువూరు : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వారిలో గిరిజన యోధుడు బిర్సా ముండా (జార్ఖండ్) ఒకరని కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాంప్రదీప్ అన్నారు. శనివారం విద్యాశాఖ ఆదేశాల మేరకు జనజాతీయ గౌరవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరువూరు మండలం మునుకుళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ముండా జయంతిని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి.వి.భద్రం ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. గిరిజన సంక్షేమం కోసం ముండా చేసిన కృషిని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నాగేంద్రరావు పాల్గొన్నారు.

గంపలగూడెం: ఊటుకూరులో ఉన్న సిద్ధార్థ హైస్కూల్‌లో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా జరిపినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చెరుకూరి కృష్ణారావు తెలిపారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కృష్ణారావు మాట్లాడుతూ.. గిరిజనుల కోసం పోరాటాలు చేశారని తెలిపారు.



రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల : సూపర్ స్టార్ కృష్ణ తృతీయ వర్ధంతి కార్యక్రమం కంచికచర్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జమ్మి చెట్టు వద్ద కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పేదలకు, హాస్పిటల్‌లోని రోగులకు రొట్టె పళ్ళు అందచేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రాము బచ్చు వెంకటేశ్వరరావు, దుర్గారావు,వేమా వెంకట్రావు సూపర్ స్టార్ కష్ణ, మహేష్ అభిమానులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత-సమాజ పరిశుభ్రత అనే నినాదంతో ఈ కార్యక్రమంలో తిరువూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ వెంకటరమణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తాము నివసించే పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో భాగస్వామ్యం అవ్వడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో కడుక్కోవడం, ఇంటి పరిసరాలు.. వీధుల్లో చెత్త వేయకుండా ఉండటం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి ప్రభాకర్ రావు, హెచ్ఎం ధర్మశీల, పంచాయతీ కార్యదర్శి ఎస్ రామారావు, పాల్గొన్నారు .

భూసార పరీక్షలపై శిక్షణ

ప్రజాశక్తి-కంచికచర్ల : పాఠశాల స్థాయి భూసార పరిరక్షణ పథకంలో భాగంగా భూసార పరీక్షా కేంద్రం గొల్లపూడి టీం ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నేల ఆరోగ్యం, స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూసార పరీక్ష కేంద్ర వ్యవసాయ అధికారి ప్రియాంక, సువర్ణ మట్టి, నమూనా సేకరణ, సాయిల్ హెల్త్ కార్డ్ యాప్ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి -మైలవరం: పుస్తక పఠనంతో విజ్ఞానంతోపాటు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎల్.బాలు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. గ్రంథాలయంలో ప్రపంచ జ్ఞానం లభిస్తుందని అన్నారు. లక్ష్యసాధనకు పుస్తకాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి నాగరాజు అహ్మద్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక గౌతమ్ హైస్కూల్లో విద్యార్థులకు శనివారం ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాల న్నారు. మన పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏ.కొండూరు మండలం కోడూరు సొసైటీ సభ్యుడు కర్నాటి రామిరెడ్డి కుటుంబానికి సొసైటీ అధ్యక్షులు యెలినేని కృష్ణారావు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. సొసైటీలో మృతుడికి క్రాప్ లోన్ ఉన్నందున మట్టి ఖర్చుల నిమిత్తం ఆయన భార్యకు రూ.పది వేలు అందజేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడి సీసీ కంభంపాడు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ ఆజాద్, సూపర్వైజర్ ఎం.యేసోపు, సొసైటీ కార్యదర్శి జమలా రెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖరరావు, పాల్గొన్నారు.

అలంకార ప్రాయంగా పత్తి కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి-గంపలగూడెం: తిరువూరు ఎఎంసి పరిధిలో ఉన్న గంపలగూడెం మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభానికే పరిమితమైందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్ది రెడ్డి వెంకట రెడ్డి, గంపలగూడెం మండలం అధ్యక్షుడు గుంటుపల్లి వీరభద్రం తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతుల వద్ద నుండి ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దళారులకు అందినకాడికి అమ్ముతున్నారని తెలిపారు. దీంతో పత్తికి క్వింటాకు రూ.2 వేలు రూ.2600 వరకు నష్టం వాటిల్లుతుందని వివరించారు.

ఇసుక లారీలు స్వాధీనం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం వేములపల్లి ఇసుక రీచ్ నుండి శుక్రవారం అర్ధరాత్రి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న తెలంగాణ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న 4 లారీలను, వాటికి పైలెట్‌గా వ్యవహరిస్తున్న రెండు జీపులను అదుపులోకి తీసుకొని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు. లారీల యజమాని ఖమ్మంకు చెందిన చల్లమల వెంకటేశ్వరరావును, అతనికి సహకరించిన 7 వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్సై శనివారం తెలిపారు.

సజావుగా ధాన్యం సేకరణ : కలెక్టర్ ఆదేశం


ఉయ్యూరులో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు : రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన ఉయ్యూరు మండలంలోని చినఓగిరాల, కాటూరు 1 రైతు సేవా కేంద్రాలను (ఆర్ ఎస్ కె) క్షేత్రస్థాయిలో సందర్శించి ధాన్యం సేకరణలోని సమస్యలను అధికారులు, సాంకేతిక సిబ్బందితోపాటు రైతులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆయన మండలంలోని చినఓగిరాల ఆర్ ఎస్ కే సందర్శించి ధాన్యం సేకరణ ఎలా జరుగుతుంది.. అందుబాటులో ఉన్న గోనె సంచులు, నమోదవుతున్న ధాన్యం తేమ శాతం, మిల్లుల సమస్యలు తదితర వివరాలపై ఆరా తీశారు. తేమ శాతం 17కు మించి ఉంటే ఒక శాతానికి ఒక కేజీ చొప్పున మినహాయింపు విషయంలో రైతుకు సమ్మతమైతే అమలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మండలంలోని కాటూరులో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడి ధాన్యం కొనుగోలులో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం 17కు మించి ఉన్న పరిస్థితుల్లో ఒక శాతానికి ఒక కేజీ చొప్పున మినహాయింపు విషయంలో మిల్లు వద్ద సమస్యలు వస్తున్నాయని రైతులు కలెక్టర్ దష్టికి తీసుకురాగా, ఇరువురికి సమ్మతంగా ఉన్నప్పుడు ఎందుకు సమస్య వస్తోందని, దీనిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డిఓ బీఎస్ హేలా షారోన్, మండల తహసిల్దారు సురేష్ కుమార్, ధాన్యం సేకరణ సాంకేతిక సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.


ధాన్యం లోడు జెండా ఊపి ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామంలోని పునాదిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ (పిఏసిఎస్) ద్వారా ధాన్యం సేకరణ చేపట్టి మిల్లుకు తరలిస్తున్న ధాన్యం లోడు వాహనానికి శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలోని యార్లగడ్డ వెంకట సుబ్రహ్మణ్యం అనే రైతుకు చెందిన ఎంటియు 1318 రకం వరి ధాన్యాన్ని 462 సంచులకు నింపి లోడు చేయగా, ఆ ధాన్యాన్ని మిల్లుకు తరలించేందుకు లారీకు లోడు చేసిన అనంతరం కలెక్టర్ వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన అదే మండలంలో కోలవెన్ను గ్రామంలోని పిఏసిఎస్‌ను సందర్శించి గోనె సంచుల నాణ్యత పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-పమిడిముక్కల : కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం, చోరగుడి, పమిడిముక్కల గ్రామాలలో పర్యటించి పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. పమిడిముక్కలకు చెందిన చోడవరపు రజినీకి రూ.44,180 చెక్కు, కృష్ణాపురంకు చెందిన కొండవీటి కార్తీక్‌కు రూ.21,974 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కందిమల్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పెట్టుబడుల సాధనే ప్రభుత్వ లక్ష్యం : విక్కుర్తి


మంత్రి దుర్గేష్‌తో విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే ప్రముఖ కంపెనీలు తరలి వస్తున్నాయని ప్రముఖ పరిశ్రమకవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన అవనిగడ్డ మీడియాకు సమాచారం అందిస్తూ విశాఖ పట్నంలో సిఐఐ సమ్మిట్ పార్ట్నర్షిప్ -2025 కార్యక్రమం రెండవ రోజు కూడా సమ్మెట్ పార్ట్నర్షిప్ కార్యక్రమంలో తాను పాల్గొన్నట్లు శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా పర్యాటక, సాంస్కతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఐఏఎస్ అధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలిలతో శ్రీనివాస్ కొద్దిసేపు ముచ్చటిం చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడుల కోసమే సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మెట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో ప్రముఖ కంపెనీలు తరలివచ్చి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. గతంలో జరిగిన పార్టనర్ షిప్ సమ్మెట్ల అన్నింటికంటే 2025 లో జరిగిన సమ్మెట్టుకు పెద్ద ఎత్తున స్పందన రావడం పట్ల శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.



అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు అందజేత

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, చాపలు, నోట్ బుక్స్, పలకలు, పెన్సిల్స్, బలపాలను ఆ గ్రామ సర్పంచ్ జువ్వన పూడి రాజు చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు బోధి సత్వ ఫౌండేషన్ అధినేత ఇంటేటి వెంకట్, ప్రధాన కార్యదర్శి మద్దాల అశోక్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. అంగనవాడి కార్యకర్త కృపావరం పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆలయాల అభివృద్ధి శుభ పరిణామం అని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి ప్రధాన కూడలిలో చిన్నకారు ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ దశాబ్దా లుగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ విఘ్నేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులను శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్ధ ప్రసాద్ ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేమూరి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేసి, శంకుస్థాపన క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులకు రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.15వేలు విరాళాన్ని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కమిటీ వారికి అందచేశారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, డి సి చైర్మన్ నిడమానూరి, దిలీప్ కుమార్ ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



'స్వచ్ఛాంధ్ర'లో పరిసరాల పరిశుభ్రత


ఉయ్యూరులో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పరిసరాలను శుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. శనివారం ఆయన కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంచుకున్న పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ క్రమంలో ఆయన జిల్లా ఖజానాధికారి కార్యాలయ భవనాల స్థితిగతులు పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సష్టించడానికి, వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించ డానికి వ్యక్తిగత పరిశుభ్రత పద్ధతులు స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం వంటివి ప్రోత్సహించడం, అదేవిధంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శనివారం నడక లేదా సైకిల్పై రావాలని ఉద్యోగులకు సూచించామని, దీనివల్ల వ్యక్తిగత ఆరోగ్య ప్రయోజనం చేకూరడంతో పాటు వాయు శబ్ద కాలుష్య నివారణతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వారవుతామన్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ యధావిధిగా సైకిల్పై కార్యాలయ విధులకు హాజరై ఆదర్శంగా నిలిచారు. ిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు పాల్గొన్నారు.

సైకిల్ పై విధులకు హాజరు

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డి. కె బాలాజీ ఆదేశానుసారం స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్త, డిఆర్ఓ సిసి తూము వెంకటేశ్వరరావు సైకిల్ పై చల్లపల్లి నుండి మచిలీపట్నం కలెక్టరేట్ కు వెళ్లి విధులకు హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ చర్యలో భాగంగా పొల్యూషన్ తగ్గించేందుకు ప్రతి శనివారము వాహనాలను వినియోగించకుండా కలెక్టరేట్ ఉద్యోగులు సైకిల్ పై విధులకు రావాలని పిలుపునిచ్చిన కలెక్టర్ స్వయంగా సైకిల్ పై విధులకు హాజరవుతున్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** కృష్ణా విశ్వవిద్యాలయంలో స్వర్ణాంధ్రా స్వచ్ఛంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో పారిశుధ్య పనులు చేపట్టారు. ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ డా రామశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, కాంట్రాక్ట్ సహాయ ఆచార్యులు పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీ పెదకానూరు గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్ అంగన్వాడి స్కూల్లో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆద్వర్యంలో శనివారం నిర్వహించారు. సెక్రెటరీ శ్రీహరి, విఆర్ఓ సుబ్బయ్య దాసు,పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, బొలిశెట్టి నాని పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** పరిశుభ్రతపై పోరంకి మెయిన్ రోడ్డులో స్థానిక జడ్.పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వమించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రతపై తాడిగడప మున్సిపల్ కమిషనర్ అవగాహన కల్పించారు. తమ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు తాము కట్టుబడి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** పరిసరాల పరిశుభ్రత పాటించి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగస్వాముల మవుదామని చినఓగిరాల సర్పంచ్ యెనిగళ్ల శిరీష అన్నారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహి వాంచిన కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయిచారు. ఈసందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరిరావు, తహసీల్దార్ సురేశ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్ క్కుమార్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుం బరావు తదితరులు పాల్గొన్నారు.


మచిలీపట్నంరూరల్‌లో...

దివిసీమను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దటం అభినందనీయం : ఆలపాటి

ప్రజాశక్తి-మోపిదేవి : దివిసీమను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దటం అభినందనీయం అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డ వచ్చిన ఆలపాటి రాజా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుతో కలిసి మోపిదేవి వార్పులోని ఇరిగేషన్ శాఖ గార్డెన్ సందర్శించారు. ఐ లవ్ దివిసీమ బోర్డు వద్ద ఫోటో దిగారు. దివిసీమ ముఖద్వారాన్ని సందర్శకులకు ఆహ్లాదకరంగా మార్చిన బుద్ధప్రసాద్ కృషిని అభినందించారు. నియోజకవర్గం ఆధ్యాత్మిక, చారిత్రక, బౌద్ధ, సాహిత్య కళా రంగాల్లో పర్యాటక అభివద్ధి సాధిస్తే నియోజకవర్గ ప్రజలకు ఉపాధి, వ్యాపార, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆలపాటి అన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఇరిగేషన్ శాఖ డీఈఈ బీబీఎస్ గణపతి, ఏఈఈ రవితేజ పాల్గొన్నారు.

నేటి నుంచి వెంకటేశ్వరుని వైభవోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ఆది, సోమవారాలు స్వామివార్లకు అత్యంత వైభవంగా వైభవోత్సవోత్సవములను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని శనివారం దేవస్థాన నిర్వహణాధికారులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రైతన్నను ముంచిన 'మాను కాయ'

వరి పంటలో మానుకాయ తెగులు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తోంది. పంట పొట్ట, ఈనిక, పాలు పోసుకుని గింజ గట్టి పడే దశలో ఉండగా మొంథా తుపాను కారణంగా నాలుగు రోజులపాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిశాయి. ఈ కారణంగా కాంప్లెక్స్ ఎరువులు ఉపయోగించిన వారి పొలాల్లో కాటుక తెగులు అని పిలిచే మానుకాయ తెగులు ఎక్కువగా కనిపిస్తోంది. తద్వారా వరి గింజలు బూజుపట్టి రంగు మారి లావుగా, నల్లగా కనిపిస్తాయి. సాధారణంగా వరిపై ఈ తెగులు 5 శాతం వరకు సోకే అవకాశం ఉంటుంది. తుపాను వర్షాల కారణంగా ఇది 25 నుండి 30 శాతం వరకు సోకి పంటకు నష్టం చేసే అవకాశం కనిపిస్తోంది. తుపాను తదనంతరం రెండు మూడు రోజుల్లో ప్రిపికోనజోల్ టిల్ట్ మందును పిచికారీ చేసిన వారికి ఈ తెగులు కొంత అదుపులోకి వచ్చిందని అంటున్నారు. ఎటువంటి సస్యరక్షణ చేపట్టకుండా నిర్లక్ష్యం చేసిన వారికి ఈ పంట తీవ్ర నష్టాన్ని మాత్రం మిగిల్చింది. పామర్రు చుట్టుపక్కల ప్రాంతాలలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఈ మానుకాయ తెగులు కారణంగా ధాన్యం రంగు మారడంతో ధర పడిపోయి రైతుల నష్టపోతున్నారు. కాగా రైతుల్లో ఎక్కువమంది నిరక్షరాస్యులు కౌలుదారులు ఉన్నారు. తుపాను కారణంగా ఏర్పడిన ఈ పరిస్థితులపై సంబంధిత

7 వీక్షణం

అధికారులు ఎవరూ గ్రామాలలోని రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో ఎవరికి వారే మిన్నకుండిపోయారు. దీంతో దాదాపు అందరి చేలల్లోనూ మానుకాయ సమస్య ఏర్పడింది. ఈ సమస్యతో ఉన్న ధాన్యాన్ని కొనేందుకు వ్యాపారస్తులు, రైస్ మిల్లర్లు ముందుకు రావడం లేదు. తుపాను కారణంగా 30 శాతానికిపైగా పంట పడిపోయిన వారికి మాత్రమే ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు అధికారులు పంట నష్టం నమోదు చేశారు. తక్కువ శాతంలో పంట పడిపోయిన వారికి సహాయం లేదు. దీనికితోడు తదనంతరం పరిస్థితుల్లో మాను కాయ వచ్చి పంట నష్టపోయిన వారికి ఎటువంటి సహాయం అందే పరిస్థితి కనపడలేదు. సాధారణంగా 35 నుండి 40 బస్తాలు దిగుబడి ఈ ప్రాంతంలో వస్తుంది. మాను కాయ కారణంగా సుమారు 10 బస్తాల దిగుబడి తగ్గుతుందని రైతులు అంటున్నారు. దిగుబడి తగ్గినా వచ్చిన పంటకు మానుకాయ పేరుతో రేటు రావడం లేదని రైతులంటున్నారు. వచ్చిన సొమ్ము కౌలుకు, ఖర్చులకు కూడా సరిపోదని అంటున్నారు. మానుకాయ నష్టాన్ని కూడా పరిగణనలో తీసుకుని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బాధిత రైతులు కోరుతున్నారు.

- ప్రజాశక్తి విలేకరి, పామర్రు

అలరించిన లతాంగి సోదరీమణుల గాత్ర యుగళం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళా వేదికపై లతాంగి సోదరీమణులుగా పేరు గడిస్తున్న అర్చన, సమన్విల గాత్ర యుగళం సంగీత స్వరమకరందాన్ని పంచుతూ శ్రోతల హర్షధ్వానాలందుకుంటూ సాగింది. వీరు తమ గానాన్ని కేదారగౌళ రాగ వర్ణంతో ప్రారంభించి వరుసగా దన్యాశిలో భద్రాచల రామదాస కీర్తన రామదయ చూడవే, పురందరదాసు రచన, పున్నాగ వరాళిలో కనకశైల విహారిణి, కుంతల వరాళిలో భోగీంద్ర సాయినం, వాగధీశ్వరిలో పరమాత్ముడు వెలిగే, లాల్గుడి జయరామన్ మోహనకళ్యాణి థిల్లానా వంటి అంశాలను హృద్యంగా వారిదైన కృషిని చాటుకుంటూ రస రమ్యంగా పాడి వినిపించారు. వీరికి వ్యాకరణం గాయత్రి విభావరి వయోలిన్‌తో కుందుర్తి అరవింద్ మృదంగంతో అనుకూల సహకారంతో వారి గానానికి నిండుదనాన్ని చేకూర్చారు. సమితి అధ్యక్షుడు డాక్టర్ గోపీచంద్ మన్నం నేతృత్వంలో కార్యదర్శి సివి రావు పర్యవేక్షించగా ఉపాధ్యక్షురాలు చిట్టా రామలక్ష్మి నిర్వహణ చేశారు. ఆత్మీయ అతిథిగా కళారత్న మోదుమూడి సుధాకర్ కళాకారులను అభినందిస్తూ కళలు భరత జాతికి పట్టుకొమ్మలని, జాతి సంపద అని శాస్త్రీయ సంగీత గొప్పదనాన్ని భవిష్యత్తరానికి తెలియజేసే క్రమంలో కార్యక్రమాలు, సంగీత పోటీలు నిర్వహిస్తూ సంగీత వ్యాప్తికి సమితి దోహదపడుతూ చేస్తున్న సేవ అభినందనీయమన్నారు.



టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కెబిఎన్ ఒప్పందం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యార్థుల్లో సృజనాత్మకను ప్రోత్సహించి, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్), విజయవాడకు చెందిన కాకరపర్తి భావనారాయణ కళాశాల పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. నిధుల ఏర్పాటు, మార్గదర్శకత్వం, ఇంక్యూబేషన్ నెట్‌వర్క్‌లను అందుబాటులోకి తేవడం, హ్యాకథాన్లు, స్టార్టప్ బూట్ క్యాంపుల నిర్వహణ తదితర అంశాల్లో రెండు సంస్థలూ కలిసి పనిచేస్తాయి. ఇంటర్ నుంచి పి.జి స్థాయి వరకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వ్యాపార రంగంలో సమగ్రమైన వ్యవస్థను నిర్మాణ చేసే దిశగా ఆర్‌టిఐహెచ్, కె.బి.ఎన్ కళాశాల కలిసి పనిచేస్తాయి. ఈ రెండు సంస్థల నిర్మాణాత్మకమైన భాగస్వామ్యం ఇన్నోవేషన్ ఆధారిత ఆంధ్రప్రదేశ్ దిశగా తీసుకున్న కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.



కేశ్ కింగ్ గోల్డ్ నూతన ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ప్రఖ్యాత హెయిర్ కేర్ బ్రాండ్ కేశ్ కింగ్ సరికొత్త రూపాన్ని జోడించి కేశ్ కింగ్ గోల్డ్ పేరుతో నూతన ఉత్పత్తులు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధి ఆర్.కుమారన్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కేస్ కింగ్ బ్రాండుకు ఒక క్రొత్త గుర్తింపు, ప్రతిపాదన, ప్యాకేజింగ్‌కు ఒక సరిక్రొత్త, ఆకర్షణీయమైన స్థానం పొందిందని తెలిపారు. ఈ రీబ్రాండింగ్ చొరవ కారణంగా ఇమామి తన బ్రాండ్ కేశ్ కింగ్ కోసం ఒక ప్రత్యేక వ్యూహాత్మక మార్పును స్వీకరించిందన్నారు. ఈ ఉత్పత్తి ఈ సరిక్రొత్త రూపం కారణంగా అత్యున్నత నాణ్యత, సమర్థత, ఉపయోగాల లాభం సరిక్రొత్త రూపంలో పొందగలరని తెలిపారు. ఇందులో మూలపదార్థాలతో 21 నమ్మకమైన ఆయుర్వేద వివిధ మూలికల తత్వాలు ఉన్నాయన్నారు. ఇది జుట్టు పెరుగుదల, జుట్టు రాలిపోవడాన్ని అరికట్టడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ప్రతిభ గల క్రీడాకారులకు న్యాయం చేయండి

- ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పద్మజా బాల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో ప్రతిభగల కబడ్డీ క్రీడాకారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారిణి పద్మజాబాల రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత 3 సంవత్సరాలుగా రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలో నకిలీ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లతో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారున్నారు. ఈ విధంగా చేయటం వల్ల రాష్ట్రం పరువు మర్యాదలను దిగజార్చడంతోపాటు ఎంతోమంది ప్రతిభ గల క్రీడాకారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కబడ్డీలో మొదటిసారిగా యూత్ గేమ్స్ నిర్వహించగా భారత కబడ్డీ జట్టు శిక్షణ శిబిరానికి రాష్ట్రం నుంచి ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన ముగ్గురు క్రీడాకారులు నకిలీ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లతో అండర్-18 విభాగంలో పాల్గొనడం విచారకరమన్నారు. ఈ విషయాలపై రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు లేవన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన(శాప్) ఖేలో ఇండియా కబడ్డీ జట్ల ఎంపికలో 12 మందిని ఎంపిక చేయగా అందులో ఏడుగురు నకిలీ పత్రాలతో టోర్నీలో పాల్గొన్నారని తెలిపారు. ఒక క్రీడాకారుడు డిసెంబర్ నెలలో 2003 డేట్ అఫ్ బర్త్‌తో జేఎన్టీయూ యూనివర్సిటీ క్రీడల్లో పాల్గొనగా, అదే క్రీడాకారుడు జనవరి నెలలో సంవత్సరాల తేడాతో 2009 డేట్ అఫ్ బర్త్‌తో జూనియర్స్ కబడ్డీ ఛాంపియన్షిప్, యూత్ ఖేలోఇండియా 2025లో, అండర్ 18 యూత్ జాతీయ పోటీలలో ఆడారన్నారు. శాప్ క్రీడా యాప్‌లో 1996 డేట్ అఫ్ బర్త్‌తో రిజిస్టర్ అయిన మీసాల రాంబాబు 2007 డేట్ అఫ్ బర్త్‌తో జూనియర్, ఖేలో ఇండియా కబడ్డీ జట్టుకు ఎలా ఎంపికయ్యారని నిలదీశారు. అవనిగడ్డ లో జరిగిన మైనర్ ఎస్సీ బాలిక గ్యాంగ్ రేప్‌లో నేరం ఆరోపించబడిన కొండలరావు అనే క్రీడాకారుడు జూనియర్ నేషనల్స్ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా రాష్ట్రం తరపున పోటీల్లో పాల్గొనటం క్రీడల దౌర్భాగ్యం అన్నారు. క్రీడల్లో డ్రగ్స్ వాడకం, బెట్టింగ్, మ్యాచ్ ఫిక్సింగ్, ఫేక్ డేట్ అఫ్ బర్త్ పాల్పడుతున్న క్రీడాకారుల జాబితాను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థకి, పోలీసు డిపార్ట్మెంట్ వారికి అందజేశామన్నారు. వారిపై చర్యలు తీసుకుని భవిష్యత్తులో ప్రతిభగల క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేలా చూడాలని కోరారు.



నేడు సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న జిల్లా సబ్ జూనియర్ బాలుర, బాలికల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘ ప్రధాన కార్యదర్శి కె.దిలీప్ ప్రసన్న బాబు తెలిపారు. ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో 16న ఉదయం 7 గంటలకు ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు. ఎంపికైన జట్లు 23, 24 తేదీల్లో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటాయని తెలిపారు.

అండర్ 19 క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా రాజేష్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బిసిసిఐ అండర్-19 కోచ్ బిహారీ ట్రోఫీకి గత ఏడాది బౌలర్‌గా రాజేష్ ఎంపికయ్యారు. తన స్పిన్ మాయాజాలంతో అత్యధికంగా 34 వికెట్లు తీసుకొని సెలెక్టర్లను ఆకర్షించారు. ఈ ఏడాది అండర్ 19 టీం కెప్టెన్‌గా రాజేష్‌ను బిసిసిఐ ఎంపిక చేసింది. ఈ నెల 16 నుంచి జార్ఖండ్‌లో జరిగే టోర్నీకి రాజేష్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. రాజేష్ జగ్గయ్యపేటలోని బీవీ సాగర్ క్రికెట్ అకాడమీలో కోచ్ రాజేంద్ర వద్ద శిక్షణ తీసుకున్నారు.



దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- మైలవరం

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచించారు. మండలంలోని చంద్రగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారికి లభిస్తున్న ధరల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకం క్వింటాకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369గా ప్రభుత్వం మద్దతు ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో చంద్రగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు మోర్ల రోశాలు, తదితరులు పాల్గొన్నారు.

నెట్టెం రఘురాంతో రవీందర్‌రావు భేటీ

- బ్యాంకుల కార్యకలాపాలపై విస్తృత చర్చ

ప్రజాశక్తి-విజయవాడ

కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఆహ్వానం మేరకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ (ఎన్ఎఫ్ఎస్‌సిబి) చైర్మన్, కరీంనగర్ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు శనివారం విజయాడలోని కెడిసిసి రీజనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ముందుగా నెట్టెం శ్రీ రఘురాం, రవీందర్‌రావును శాలువాతో సత్కరించి, మెమోంటో అందజేశారు. కోఆపరేటివ్ రంగ అభివృద్ధికి రవీంద్రరావు అందిస్తున్న సేవలను కెడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిసిసిబి పరిధిలోని సహకార సొసైటీల ఆర్థిక బలోపేతం కోసం అవసరమైన చర్యలను నెట్టెం రఘురాం వివరించారు. ప్రస్తుతం సిఎంఎ నామ్స్ పకారం ఉన్న రూ.40 లక్షల క్రెడిట్ లిమిట్‌ను పెంచాలని, తద్వారా గ్రామీణ సహకార వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. రైతులకు అందుతున్న క్రాప్ లోన్లపై నాబార్డ్ నుంచి వచ్చే లిమిట్‌ను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కోసం ఎంఎస్ఎంఇ ప్రాజెక్టులకు మరింత చేయూత అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమ పనితీరుతో గుర్తింపు పొందిన కరీంనగర్ డీసీసీబీకి రావాలని నెట్టెం రఘురాంను రవీందర్‌రావు ఆహ్వానించారు. కోఆపరేటివ్ బ్యాంకింగ్ రంగ భవిష్యత్ పురోగతికి సంబంధించిన అంశాలపై ఇద్దరి మధ్య విస్తృత చర్చలు జరిగాయి. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యాం మనోహర్, పాల్గొన్నారు.

